

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ కోరారు. కంటి వెలుగుపై జిల్లా కేంద్రం సద్దలుండ్ ప్రాంతంలో సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జహంగీర్ బాబా మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ ఖర్చుతో ప్రజల కోసం ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, డాక్టర్ సువిత, పావని, కృష్ణవాణి, ఏఎన్ఎం బుజ్జి, లక్ష్మి ,సావిత్రి, అరుణ, గౌతమి,అంగన్ వాడి టీచర్లు, నిర్మల ,రిజ్వాన, పద్మ, ఆర్ పి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- మిడ్జిల్



మండల పరిధిలోని వెలుగొండ గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందారు. మృతుని కుటుం బానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రూ. ఐదు వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక టీఆర్ఎస్ నాయకుల మన్యం ద్వారాఅందజేశారు. ఈ కార్యక్రమంలో సాయన్న, మాసయ్యగౌడు, పరశురాములు తది తరులు పాల్గొన్నారు.

పాలమూరు రంగారెడ్డికి దక్కని జాతీయ హోదా

- ఉపాధికి తగ్గించిన నిధులు
- వైద్య పరిశోధనలు ప్రయివేటుకు
- నిరాశా మిగిల్చిన కేంద్ర బడ్జెట్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి పాలమూరుతో పాటు రంగారెడ్డి, నల్లగొండ, వికారాబాద్ జిల్లాలకు సాగునీరు హైదరాబాద్‌కు తాగునీటిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డిని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రాష్ట్రం ఏర్పాటు సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని బీజెపీ హామీ ఇచ్చింది.రాష్ట్రం ఏర్పడి 9ఏండ్లు కావస్తున్నా...ప్రాజెక్టుకు జాతీయ హోదా లభించడం లేదు. కేంద్ర బడ్జెట్ రూ. 45 లక్షల కోట్లకు ప్రకటించి అందులో జిల్లా సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమని ఉద్యమ కారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాది హామీ పథకం నీరు గార్చే విదంగా వ్యవహరిస్తోంది. గత బెడ్జెట్ కంటే ఈసారి 30 వేల కోట్లు తక్కువగా కెటాయించారు. అరకొర నిధులు కెటాయించడంతో ఉపాది కూలీలకు పనులు దొరకడం లేదు.దీంతో ఉపాది హామీ పథకంల లక్ష్యం అయిన వలసలు నివారణ చర్యలు శూన్యంగా మారనున్నాయి. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పరిశోధనలను గాలికి వదలిపెట్టారు. ఈ రంగాన్ని పూర్తిగా ప్రయివేటుకు అప్పగించారు. దీంతో పరిశోధనలు ప్రయివేటు చేయడంతో వైద్యం పేదలకు అందే అవకాశాలు లేవని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అతిపెద్ద రంగమైన వ్యవసాయం కోసం అరకొర నిధులు కేటాయించారు. రూ. 20 లక్షల కోట్లు ఏమాత్రం సరిపోవు. సప్తరుషుల పేరుతో రూపొందించిన బడ్జెట్ ప్రధానమైన ఏడు రంగాలకయినా ఉపయోగ పడటం లేదు. అమృత కాలంలో తీసుకొచ్చిన బడ్జెట్ పేదలను ఆదుకుంటుందన్న బరోసా లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

45 లక్షల కోట్ల బడ్జెట్‌లో పాలమూరుకు ప్రత్యేకంగా దక్కిందేమి లేదు. ఎన్నికల కోసమే బడ్జెట్ రూపొందించినట్లుగా ఉంది. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదాలబిస్తోందని మేధావులు, ఉద్యమ నాయకులు ఆశించారు. తీరా బడ్జెట్ చూసిన తర్వాత పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా లేదని, కనీసం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కేంద్రం నుంచి ఒక ప్రకటన సైతం రాకపోవడంతో జిల్లా రైతులు, ఆశావాహులు మండిపడ్డారు. ముఖ్యంగా ఉపాధి, వైద్య రంగాలకు సైతం నిధుల లేమితో ఆయా రంగాలు కూనరిల్లే అవకాశాలు ఉన్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

తెలంగాణ పట్ల కపట ప్రేమ

పక్కనే ఉన్న కర్నాటక సాగునీటికోసం 15వేల కోట్లు కేటాయించి తెలంగాణ పట్ల అన్యాం చూపుతున్నారు.ఈ ఏడాదిలో అక్కడ ఎన్నికలు ఉన్నాయి. ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బడ్జెట్ పెట్టారనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉమ్మడి జిల్లాలో కోయిల్‌సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టుల నిర్వహణ కోసం సైతం నిధులు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రకటించిన బడ్జెట్‌ను పున సమీక్ష చేయాలని పలువురు కోరుతున్నారు.



కాంగ్రెస్ పార్టీ జోలికొస్తే ఖబర్దార్

- కాంగ్రెస్ నాయకులు ఎర్రశేఖర్



నవతెలంగాణ- బాలానగర్

కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తల జోలికి వస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఖబర్దార్ లని కాంగ్రెస్ నాయకులు ఎర్రశేఖర్ అన్నారు. గురువారం బాలానగర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే సమస్య లేదన్నారు. రాబోయే రోజుల్లో జడ్చర్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. జడ్చర్ల నియోజక వర్గంలో ఉన్న ప్రభుత్వ భూములన్ని అన్యాక్రమవుతున్నాయని తమ వద్ద పూర్తి సమాచారం ఉందన్నారు.ప్రజాధనాన్ని దోచుకుంటున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు తల దింపుతామని ఆయన మండిపడ్డారు. 50 గజాల నుండి ఎకరా భూములను లాక్కుంటున్నారని పద్ధతిని మార్చుకోవాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, రవీందర్ రెడ్డి, తిరు మలగిరి మాజీ సర్పంచ్ హనుమంతు నాయక్,పెంటే నాయక్. భాస్కర్ గౌడ్ ,పలువురు ఉన్నారు.

15 నుంచి పోలీస్ శాఖ ప్రీలిమరి పరీక్షలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పోలీస్ శాఖలోని కానిస్టేబుల్ మరియు ఎస్.ఐ భర్తీ క్రమంలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు 6 రోజులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రాష్ట్ర డీజీపీ అంజన్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా స్టేడియం మైదానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిలిమినరీ పరీక్ష నందు 7 మార్కులు కలిపినందుకుగాను తెలంగాణ రాష్ట్రంలో అర్హత పొందిన అభ్యర్థులకు పరీక్షలు 15.02.2023 నుండి 21.02.2023 వరకు 6 పనిదినములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత సిబ్బందితో జిల్లా స్టేడియం గ్రౌండ్ ను సిద్ధం చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి మొత్తం 6275 అభ్యర్థులు అర్హత పొందగా 4512 మంది పురుషులు 1763 మంది మహిళలు హాజరవుతారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీలు, మహేష్ , శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ సురేష్, అప్పల నాయుడు టెక్నికల్ టీమ్ ఎస్సై రాఘవేందర్ సిబ్బంది పాల్గొన్నారు

స్కూల్ స్వీపర్లను అరెస్టు చేయడం హేయమైన చర్య

నవతెలంగాణ- మహబూబ్ నగర్

హక్కుల కోసం హైదరాబాద్లో ఆందోళన చేస్తున్న స్కూల్ స్వీపర్లను అరెస్టు చేయడం అందరూ ఖండించాలని టిపీయు రాష్ట్ర కార్యదర్శి ఖలీల్ కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పాఠశాల సఫాయీ కర్మచారులు, స్వీపర్లు తమకు 1623 రూపాయలు నెలకు వేతనం చెల్లించడం, కొంతమందికి 4వేల రూపాయలు వేతనం చెల్లించడం సహజ న్యాయానికి విరుద్ధమైన అంశమన్నారు. ఈ విషయమై అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం కొరకు, వారికి వినతి పత్రాలు సమర్పించడం కొరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పాఠశాల స్వీపర్ లు హైదరాబాదులో ఆందోళనలు చేస్తుండగా అరెస్టు చేశారని తెలిపారు. వీరి సమస్యల గురించి కనీసం ప్రజాప్రతినిధుల్ని మంత్రుల్ని కలవనీయకుండా పోలీసులు అడ్డగించి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించాలని వారు ఆరోపించారు.. తక్షణం పాఠశాల స్వీపర్లను విడుదల చేసి, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనం 21 వేల రూపాయలు నెలకు చెల్లించాలని కోరారు. 60 సంవత్సరాలు నిండిన వారికి రూపాయలు పది లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని తెలిపారు. చనిపోయిన స్వీపర్ ల కుటుంబంలో ఒకరికి 4వ తరగతి ఉద్యోగులుగా నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

సర్పంచులకు అండగా పోలీస్ శాఖ : ఎస్పీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో గ్రామ సర్పంచులకు, ప్రజలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీ ప్రణీల్ చంద్ర జిల్లా ఎస్పీ కే నరసింహను తనతోటి 20 మంది గ్రామ సర్పంచ్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ తరపున మీకు ఎలాంటి సహాయమైనా చేస్తానని హమినిచ్చారు. అలాగే మీ గ్రామంలలో వున్న ప్రజల సమస్యలపై ఏప్పుడైనా నాకు కాల్ చేసినచో సంబంధిత ఎస్ హెచ్ ఓ/అధికారులకు మీ సమస్య త్వరగా పరిష్కరించమని ఆదేశాలిస్తానన్నారు. మీ యొక్క గ్రామాలలొ ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లయితే తక్షణమే మీ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చినట్లయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడలన్నారు. అవసరమైతే గ్రామం నందు సీసీ కెమెరాలు అమర్చు కోండి, ప్రతి గ్రామములో నేరాలు జరగకుండా అవగాహన సదస్సులు పెట్టి స్వేచ్ఛ స్వాతంత్రంలో ప్రజలను ఉంచేటట్లు చూడాలని కోరారు.

నైపుణ్యముంటేనే గుర్తింపు :ఎస్పీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్టేషన్ రైటర్స్ వర్టికల్ సిబ్బందికి నైపుణ్యం ఉంటే ఆ స్టేషనుకు ఎంతో గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం జిల్లా ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు స్టేషన్ రైటర్స్ మరియు టెక్ టీమ్ సిబ్బందితో సమీక్ష సమావేశం లో ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైటర్స్ సరైనా సమయానికి ఎఫ్ఐఆర్స్, ఛార్జ్ షీట్స్, ఫైనల్ రిపోర్ట్స్ మరియు ఇతర డాకుమెంట్స్ అప్ లోడ్ చేసినట్లయితే మీ యొక్క పోలీస్ స్టేషన్ రైటర్స్ వర్టికల్ నందు ముందజలో ఉంటుందన్నారు. మీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలకు గురైన దరఖాస్తుదారుడు ఎవరైనా స్టేషన్ కు రాగానే 1930 కి కాల్ చేసి 24 గంటల్లోపు సంబంధిత దరఖాస్తుదారుడి వివరాలను సంబంధిత పోర్టల్ నందు పొందుపరిచేటట్లు సహాయం చేయాలి,మీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలకు గురికాకుండా ప్రజలందరికీ అవగాహన సదస్సులను పెట్టండని చెప్పారు. సైబర్ నేరాలకు గురైనచో 24 గంటల్లోపు మీ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వమని ప్రచారం చేయండి. నేటి నుండి జిల్లాలోని ప్రతి ఒక్క పోలీసు అధికారి ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించలని చెప్పారు. బాధ్యతాయుతంగా మీ విధులను నిర్వర్తించి జిల్లా పేరును ఉన్నత స్థాయికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రాములు , వర్టికల్ డీఎస్పి మధు, టెక్ టీమ్ ఎస్ఐ, రాఘవేందర్, డిసిఆర్బి,వరలక్ష్మి స్టేషన్ రైటర్స్ టెక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు

జాతీయ కుష్టు వ్యాధిపై అవగాహన



నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల పరిధిలోని నంచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6, 7 ,8 తరగతుల విద్యార్థులకు జాతీయ కుష్టి వ్యాధి నివారణలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కుష్టి వ్యాధి నివారణ వాటి లక్షణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రోబాక్టీరియా లెప్రే ద్వారా వస్తుందన్నారు. కుష్టి వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ భూషణ్, నంచర్ల ఏఎన్ఎం బిందు రాణి, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ అడిషనల్ లెప్రసీ డీఎంహెచ్ఓ. హనుమంతరావు, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ నరసింహారావు ,పాఠశాల పీఈటీ ఆంజనేయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ కోసం రోడ్డెక్కిన రైతులు



నవతెలంగాణ-జడ్చర్ల

ప్రభుత్వం వ్యవసాయని కరెంటు సరిగ్గా ఇవ్వడం లేదని మండల పరిధిలోని గంగాపురం గ్రామానికి చెందిన రైతులు గురువారం కల్వకుర్తి ప్రధాన రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం రైతులకు24గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని కానీ వాస్తవానికి కేవలం 6గంటలు మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. అది కూడా అర్ధరాత్రి12 గంటల తరువాత 2గంటలు, తెల్లవారు జామున 4గంటలకు మరో 2గంటలు, ఉదయం 10 తరువాత 2గంటలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం12గంటల కరెంటు సమయపాలన పరంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కరెంటు సరిగ్గ రాకపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని దిక్కుతోచని స్థితిలో ఉన్నామన్నారు. కరెంటు అధికారులను అడిగితే సమాదానం సరిగ్గా ఉండదని తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అన్నారు. ధర్నా చేసిన వారిలో బండారి యాదయ్య చుక్క హరీష్. చుక్క నరసింహులు. చెన్నయ్య గౌడ్. చుక్క మల్లేష్. రాజు రెడ్డి. సైదా మోని కృష్ణయ్య. రణమోని యాదయ్య. రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ఉప్పల వెంకటేష్ లక్ష్యం

- సంపాదనలో సగం ఖర్చు చేసి పేదలను ఆదుకుంటున్న ట్రస్టు
- ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసి ఉప్పల వెంకటేష్



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇళ్లు లేదు సొంత ఇంటికోసం ఆర్థిక సహాయం చేయాలని కొందరు... మాపిల్లాడిపై చదువులకు డబ్బులు లేవంటూ.... మరికొందరు ఆరోగ్యం బాగా లేదని ఆసుపత్రి ఖర్చులకు సహాయం చేయాలని ఇంకొందరు మా బడిలో తాగునీరు, బెంచీలు, మౌలిక వసతులను కల్పించాలని ఉపాధ్యాయులు ఇలా అనేక మంది ఉప్పల వెంకటేష్‌ను ఆర్థిక సహాయం అడుగుతారు. తను సంపాదించిన దాంట్లో సగం ఖర్చు పెడుతూ... తన ఔదార్యాన్ని చాటుతున్నారు.ఉప్పల.వచ్చే ఎన్నికల్లో పార్టీ ఏదైనా సరే... చివరికి సింహం పై స్వారీ చేసైనా గెలిచి తీరుతానని ఉప్పల చారీటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసి ఉప్పల వెంకటేష్ అన్నారు. నవతెలంగాణతో మాట్లాడారు. నాకు డబ్బుల మీద ప్రేమ లేదు. ప్రజలు క్షేమంగా ఉండటమే నా లక్ష్యమని తెలిపారు. వారు పడుతున్న కష్టాలు చూసి చలించి నా సంపాదనలో కొంత ఖర్చు పెట్టి ఆర్థిక సహాయం చేస్తున్నారు. ముఖ్యంగా మనకు జన్మనిచ్చిన తల్లికి మించిన దైవం లేదు. నేను ఈ ప్రాంతంలో 1100ల మందికి సొంత ఇంటి నిర్మాణం చేశానని తెలిపారు. తలకొండపల్లి మండలం చెన్నంపల్లి, వెంకటాపూర్ గ్రామాల పరిధిలో వారం రోజుల క్రితం 21 ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేశానని గుర్తుచేశారు. 15 ఏళ్ల కావస్తున్నా...ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయలేదు. దీంతో నాణ్యమైన విద్య అందిచండం కోసం, పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. తాగునీరు, బెంచీలు, ప్రహరీగోడలు, పుస్తకాల వంటివి లేవు. అందుకే నా సొంత నిధులతో చారిటబుల్ ట్రస్టు ద్వారా డబ్బులు నిధులు ఖర్చు చేస్తున్నారు.పేదలకు వైద్యం అందక వేలాది మంది చని పోతున్నారు. అందుకే ప్రభుత్వ వైద్య శాలలు బలోపేతం కావాలి. నావంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసుతుల ఏర్పాటు చేస్తున్నాను. ఈ మద్య కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎటువంటి పస లేదు. ముఖ్యంగా పేదలకు బరోసా ఇచ్చేందుకు ఏమాత్రం ఉపయోగ పడదు. అందుకే పేదలకు ఉపాది, ఉద్యోగ, వేతనాలతో పాటు విద్య, వైద్యం , సాగు తధితర ముఖ్య అంశాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు.వచ్చే ఎన్నికల్లో బరిలో ఉంటున్న నాకు రాజకీయాలకు అతీతంగా సేవలు చేస్తున్న నాకు ప్రజలు అదేవిధంగా నన్ను ఆశీర్వదించాలని కోరారు.







నాటవెల్లి పెద్దతండాలో 'కంటివెలుగు'

కొత్తకోట : మండలంలోని నాటవెల్లి పెద్ద తండాలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి లు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు అక్కడే అందజేస్తారని పేర్కొన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి ప్రభుత్వమే నేరుగా తీసుకెళ్లి ఆపరేషన్ చేయిస్తుందని తెలిపారు. కంటివెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వాసుదేవరెడ్డి, స్థానిక సర్పంచ్ దేవిలక్ష్మన్ నాయక్, నాటవెల్లి సర్పంచ్ ఎద్దుల నగేష్, మండల నాయకులు అయ్యన్న, సత్యం యాదవ్,గోపాల్,ఎంపీటీసీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను ఎత్తివేయాలి

ఆత్మకూర్ : విద్యుత్ కోతలను ఎత్తివేసి కనీసం 12గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. ఆత్మకూరు పట్టణంతో పాటు మండలలోని పరిసర గ్రామాలలోని విద్యుత్ సరఫరా సక్రమంగా అందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు కనీసం 12 గంటలు సైతం త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పల్లెల్లో తాగునీటి ఎద్దడి తప్పడం లేదని సంబంధిత అధికారులకు ఫోన్లు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా సక్రమంగా అందించే విధంగా చూడాలని విద్యుత్ వినియోగదారులు కోరారు.

బదిలీలు చేపట్టాలి

- యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య



నవ తెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాల యాజమాన్యాల లో వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యతలు, బదిలీలను స్వాగతిస్తున్నామని, అయితే ఈ ప్రక్రియను వెంటనే పూర్తిచేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కుబేరులో పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని, బై పోస్టుల్లోఅక్రమంగా వస్తున్నారన్నారు. ప్రమోషన్ల పోస్టులు మిగలకుండా ఖాళీలను భర్తీ చేస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డీ. కృష్ణయ్య, జిల్లా కోశాధికారి హమీద్, కార్యదర్శులు తిమ్మప్ప, చిరంజీవి, భగవంతు,గా.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

బడ్జెట్‌లో రజకులకు అన్యాయం : టీఆర్ఆర్ఎస్



కందనూలు : జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోపి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు కేటాయించిన రూ.59.70 కోట్ల బడ్జెట్ కేవలం ఉచిత విద్యుత్ కోసం కేటాయించిందని అన్నారు. ఉపాధి కోసం కేటాయించాల్సిన రూ. 500 కోట్లు కేటాయించకుండా రజక కులస్తులకు మొండి చేయి చూయించి తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా నూతన నియామకంలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులుగా సావరాజు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులుగా సుంకరి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగరాజుల అంజ నేయులు ,జిల్లా కార్యదర్శిగా గుణ సురేష్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా జాతి శ్రేయస్సుకై, ఎస్సీ రిజర్వేషన్ కొరకై, రజక హక్కులకై జిల్లా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పనిచేస్తామని అన్నారు. అదేవిధంగా మాకు జిల్లా కమిటీలో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా రాష్ట్ర కమిటీ నూతన సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో వెంకటస్వామి, రాములు ,శివ తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలి



కందనూలు : పద్మశ్రీ కిన్నెర మొగులయ్య నాగర్ కర్నూల్ బస్‌స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికులను ఉద్దేశించి తన పాటతో అలరించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం శుభప్రదం, సుఖ ప్రదం, సురక్షితం అందరూ ఆర్టీసీ బస్సులోనే ప్రయణించాలని కోరారు. ఆర్టీసీబస్సులు సమయపాలనతో నడుస్తాయని తెలిపారు. వికలాంగులకు, విద్యార్థులకు, కళాకారులకు, సమరయోధులకు, ఉచితబస్‌పాస్ సౌకర్యం కల్పించునని ఆర్టీసీబస్సులను ఆదరించాలని తద్వారా తెలంగాణ ఆర్టీసీ లాభాల బాటలో చూడగలుగుతామని తన పాటల ద్వారా తెలిపారు. గౌరవనీయులు ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ సజ్జనార్ సూచన మేరకు తను ప్రయాణికులను చైతన్యం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ బి. ధరం సింగ్, శంకర్‌నాయక్, స్వామి తదితరులు పాల్గొన్నారు

కంటివైద్య శిబిరం విజయవంతం



కందనూలు: నాగర్ కర్నూల్ జిల్లా రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం సర్వేపల్లి రాధాకృష్ణ భవన్లో మెడివిజన్ హైదరాబాద్ వారిచే ఏర్పాటు చేయబడిన ఉచిత నేత్ర శిబిరంలో 45మంది విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు నేత్ర పరీక్షలు చేసి తగిన ఉచిత సలహాలు ఇచ్చారు. ఇందులో నుంచి కేటరక్ట్ ఆపరేషన్ అవసరమైన 12 మందిని గుర్తించి హైదరాబాదులోని మెడివిజన్లో ఉచిత ఆపరేషన్ కొరకై తీసుకుని వెళ్లడం జరిగినది. వైద్య సిబ్బంది శేఖర్,నవీన్, జగదీష్ తదితరులు ఆధునిక వైద్య పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగస్తుల జనరల్ సెక్రెటరీ శ్రీధర్ తోపాటు లక్ష్మణస్వామి,మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వెంకటశెట్టి వార్డెన్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు

పెద్దకొత్త పల్లి : మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన కడ్తాల స్వామి ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు వెంకటేష్, దీపిక గురువారం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావుచింతల ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అరెస్ట్‌లు అప్రజాస్వామికం

- ప్రజాసంఘాల పోరాట వేదిక, సీఐటీయూ నాయకులు

నవ తెలంగాణ - వనపర్తి

తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నాలు చేయడానికి అనుమతులిచ్చిన పోలీసులు నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు అన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాల పట్టాలున్న వారికి స్థలం చూపి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలని గురువారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదు ఇందిరా పార్కులో ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ ధర్నాకు పోలీసులు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒకవైపు అనుమతినిచ్చి ఇంకొక వైపు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పోలీసులు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులును, వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు జి.దేవేందర్‌ను ఇండ్లలోకి వెళ్లి అరెస్టు చేయడం సరికాదన్నారు. కొత్తకోటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్‌ను పోలీసులు అరెస్టు చేయ డాన్ని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వ ర్యంలో తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్ట నున్నట్లు హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, అభ్యుదయవాదులు ఇలాంటి అనుమతులు ఇచ్చి అరెస్టులు చేయడానికి ఖండించాలని ఈ ఉద్యమాలకు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.నాయకుల అరెస్టు చేస్తే ఉద్యమం ఆగదన్నారు. వనపర్తి జిల్లా నుంచి కూడా అన్ని మండలాలనుంచి పెద్ద ఎత్తున కదిలారన్నారు.








అక్రమ అరెస్టులు తగదు..

ఆత్మకూరు/ కొత్తకోట : హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి పోలీసుల అనుమతి ఉన్నప్పటికీ కొత్తకోట, ఆత్మకూరులో పోలీసులు నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం తగదని ప్రజా సంఘాల నాయకులు, సీఐటీయూ నాయకులు బొబ్బిలి నిక్సన్ తీవ్రంగా ఖండించారు. గురువారం పేదలకు ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ,ఇండ్ల స్థలాల పట్టాలున్న వారికి స్థలం చూపి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కులో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొఅన్నారు. ఆ ధర్నాకు పోలీసులు అనుమతులు ఇచ్చారు. ఒకవైపు అనుమతినిచ్చి ఇంకొక వైపు అరెస్టు చేయడాన్నీ తీవ్రంగా ఖండించారు. వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులును, వృత్తి దారుల సంఘము జిల్లా నాయ కులు జి.దేవేందర్‌ను ఇండ్లలోకి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ లో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, నాయకులు భారతీ యుడులను అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. బాల్య నాయక్

వీపనగండ్ల : తెలంగాణ గిరిజన సంఘం రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. బాల్య నాయక్ అన్నారు. గురువారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కొర్లకుంట, నాగర్ల బండతండా, వల్లభాపురం తండా, గ్రామాలలో గిరిజన సంఘం జిల్లా రెండో మహా సభలు జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. ఎన్నికల ముందు పోడు భూములు సాగు చేసుకుంటేనే గిరిజనులకు పట్టాలిస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి గిరిజన తండాలను అభివృద్ధి చేయడం లేదన్నారు.నూతనంగాఏర్పడిన గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా మార్చాలని డిమాండ్ చేశారు. గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. పొడు భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించాల డిమాండ్ చేశారు . 12న పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి లో లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాలలో గిరిజన సంఘం జిల్లా రెండో మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించు కోవడం జరుగు తుంద న్నారు. జిల్లాలోని గిరిజనులు, మేధావులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు నారాయణ, రాణి రామ చందర్, అంజ య్య నాయక్, నాయకులు గోవింద నాయక్, హనుమంతు నాయక్ ,చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి

పాన్‌గల్ : తండాలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా తెలంగాణ గిరిజన సంఘం రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గిరిజన సంఘం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా బృందం పాన్గల్ మండలం తండాలో పర్యటించినట్లు పేర్కొన్నారు. తండాలో నెలకొన్న సమస్యలపై గిరిజన బృందం ఇంటికి వెళ్లి గిరిజన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెల్ల రాళ్ళల్లి , శాఖాపూర్ తండా , అన్నారం, గోబు లాపురం, దావుజుపల్లి, ఆకునూన్ పల్లి, దొండైపల్లిలలో పర్యటించింది. శాఖాపూర్ తండాలో సంఘం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్య నాయక్ మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లాలో 50 వేల గిరిజన జనాభా ఉందని గుర్తు చేశారు. పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మహాసభల్లో అధిక సం ఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తెల్లరాళ్లపల్లి తండా సర్పం చ్ శాంతమ్మ , శాఖాపూర్ తండా సర్పంచ్ విము లమ్మ , అన్నారం తండా సర్పంచ్ రంగనాయక, గిరి జన సంఘం నాయకులు నిరంజన్, రమేష్ , గిరిజన సంఘం నాయకురాలు చిట్టెమ్మ పాల్గొన్నారు.



సీసీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ



కొత్తకోట : కొత్తకోట మండలంలోని నాటవెల్లి పెద్ద తండాలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవరెడ్డిలు ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో 5 లక్షలతో సీసీ రోడ్డుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. తండాలు గ్రామపంచాయతీలుగా మారి అభివృద్ధికి నోచుకుంటున్నాయని తెలిపారు. సీసీ రోడ్ నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవి లక్ష్మన్ నాయక్,నాటవెల్లి సర్పంచ్ ఎద్దుల నగేష్,మండల నాయకులు అయ్యన్న, సత్యం యాదవ్,గోపాల్,ఎంపీటీసీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి



వీపనగండ్ల : విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని పుల్గర్చర్ల గ్రామంలోని యూపీఎస్ పాఠశాలను ఎంఈఓతో పాటు జిల్లా ఓరియల్ ఫ్యా సె క్టోరియల్ అధికారి యుగేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మనఊరు -మనబడి కార్యక్రమ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి , ఉపాధ్యాయులు కృష్ణ , సీఆర్పీ వెంకటేష్ పాల్గొన్నారు.

దోమల నివారణ చర్యలు



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు శ్రీకారం చుట్టారు. పెర్డు కౌన్సిలర్ గాయత్రి రవి కుమార్ ఆధ్వర్యంలో రెండో వార్డు మటన్ మార్కెట్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో దోమల మందు పిచికారిచేశారు. కార్యక్ర మంలో కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'కంటి వెలుగు' @ 75 వేలు

- 75 వేల మందికి 'కంటి పరీక్షలు'
- 16 రోజుల్లో 10284 మందికి కళ్లద్దాల పంపిణీ

నవ తెలంగాణ - వనపర్తి


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'కంటి వెలుగు' రెండో విడత కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. జనవరి 19వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 'కంటి వెలుగు'ను ప్రారంభించిన విషయం తెలిసిందే. కంటి వెలుగు ప్రారంభమై నేటికీ 16 రోజులు గడిచింది. ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో 75,606 మందిని కంటి వైద్య నిపుణులు పరీక్షించారు. ఇందులో 10,284 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశారు.అలాగే ఇతర సమస్యలతో బాధపడుతున్న బాధితుల కోసం 9648 మందికి ప్రత్యేకంగా కంటి అద్దాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు చేపట్టిన శిబిరాల ద్వారా 4603 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని ఆప్తాల్మిక్ అధికారులు గుర్తించి ప్రభుత్వానికి రెఫర్ చేశారు.





4520 మందికి చికిత్స

జిల్లా వ్యాప్తంగా గురువారం చేపట్టిన కంటి వెలుగు శిబిరాల ద్వారా 4520 మందికి కంటి వైద్య నిపుణులు చికిత్స అందించారు. ఇందులో 557 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. మరో 585 మందికి ప్రత్యేకమైన కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. అలాగే 235 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. కంటి వెలుగు ప్రోగ్రాంలో భాగంగా కంటి వెలుగు శిబిరాలను కంటి వెలుగు పర్యవేక్షణ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.



రాజీతోనే కేసులు పరిష్కరించుకోవచ్చు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు



నవ తెలంగాణ- కందనూలు

కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం రాజీమార్గంతోనే పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు పేర్కొన్నారు. జిల్లా న్యాయాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆధ్వర్యంలో మూడు బెంచీలు అయినా కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట కోర్టులలో ఈ నెల 11న నిర్వహించనున్న లోక్‌అదాలత్ కార్యక్రమంపై న్యాయశాఖ, పోలీసుశాఖ ఉన్నతాధికారుల గురువారం జిల్లాకోర్టు ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని కోర్టులను నేటికీ పరిష్కరించబడకుండా 7390 కేసులు ఉన్నాయని తెలిపారు. చాలాకాలంగా అపరిష్కృతంగా మిగిలిపోయిన కేసులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశానుసారం లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11న జిల్లా పరిధిలోని కోర్టు ప్రాంగణాలలో నిర్వహించబోయే లోక్‌అదాలతో రాజకీయ ఆమోదయోగ్యమైన సివిల్ క్రిమినల్, మోటారు ప్రమాద, కుటుంబ వివాదలు తదితర కేసులను పరిష్కరించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇరుపక్షాల వారు రాజీ కుదుర్చుకొని ఒక ఒప్పందానికి వచ్చి కేసులను పరిష్కరించుకునేలా ముందుకు రావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే కక్షిదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాజీ కుదిర్చుకునేందుకు 2400 కేసులు సిద్ధంగా ఉన్నట్లు న్యాయమూర్తులు పేర్కొన్నారు. దీనిపై ప్రతినెల సమీక్ష సమావేశం నిర్వహిస్తూ త్వరగా కేసుల పరిష్కారం కోసం కృషి చేసేలా పోలీస్ శాఖ న్యాయశాఖ సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో కేసులు పరిష్కరించేందుకు పోలీసు శాఖ అధికారులు కొంత శ్రమించాల్సి ఉందని అన్నారు.

14న విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ -కల్వకుర్తి

విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగులకు సంబంధించిన నూతన సవరణ వెంటనే చేపట్టాలని కోరుతూ ఈనెల 14న నాగర్ కర్నూల్ విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఎదుట హెచ్ 82 యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామం సమయంలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు యూనియన్ డివిజన్ కార్యదర్శి పరుశరాములు తెలిపారు. ఈ మేరకు గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల సబ్ స్టేషన్‌లో క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో కీలక స్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికుల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట తప్పారని ఇప్పటికి వారి సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఈసారి వేతన సవరణలోనైనా ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ రెడ్డి, మైబు, శ్రీనివాసులు, ప్రభాకర్, వేణు, శివ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- డీఈవో గోవిందరాజులు



నవతెలంగాణ -కందనూలు

విద్యాశాఖ ఆధ్వర్యంలో డ్రాయింగ్, టైలరింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. గురువారం డీఈవో కార్యాలయంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరీక్షల నిర్వహణకు జిల్లా కేంద్రంలో 4 కేంద్రాలు ఏర్పాటుచేయగా, డ్రాయింగ్ లోయర్‌లో 371, డ్రాయింగ్ హైయర్ లో 241, టైలరింగ్ హైయర్, లోయర్‌లో 160 మంది అభ్యర్థులు టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరుకానున్నారని డీఈవో తెలిపారు. ముఖ్యంగా టైలరింగ్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట తప్పనిసరిగా కుట్టు మిషన్లను తీసుకురావాలని ఆయన కోరారు. కోర్సుల ఆధారంగా పరీక్ష సమయం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుందనన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ అప్లికేషన్ నెంబరు పుట్టిన తేదీని ఎంట్రీ చేసి www.bse.telangana. gov.in వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని డీఈవో కోరారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ప్రధానోపాధ్యాయురాలు లత, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, సెక్షన్ క్లర్క్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివస్వాముల మహా పడిపూజ

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూర్‌లో గురువారం రమేష్ గురుస్వామి స్వగృహంలో ఘనంగా శివ స్వాముల పడిపూజ నిర్వహించారు. శివస్వాముల పాటలు సంకీర్తనలు గ్రామం మార్మోగాయి. భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నాగయ్య, తిరుపతయ్య, శివస్వాములు నరేష్‌గౌడ్, పడకంటి వెంకటేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ- వంగూరు

మండలంలోని చౌదర్‌పల్లి, ఉల్లంపల్లి గ్రామాల్లో రెండోవిడత కంటి వెలుగు కంటిపరీక్ష శిబిరం ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథిగా సింగిల్ విండో ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, జిల్లా జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు హమీద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్నా ప్రతి ఒక్కరూకంటి వెలుగులో పాల్గొని వారి యొక్క సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సుమారు ఇప్పటివరకు 6వేల మంది వరకు పరీక్షలు నిర్వహించామని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కిష్టమ్మ బుడ్డ బక్కయ్య యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, మండల ఉపాధ్యక్షుడు తవిటి నాగేష్, సలేశ్వరం తిరుపతయ్య, అంజి సీహెచ్‌వో సుధాకర్, డాక్టర్‌లు గ్రామ సెక్రెటరీ విజేందర్, వార్డ్‌మెంబర్ వెంకటయ్య ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



సామూహిక పెళ్లిళ్లకు పెద్ద ఎత్తున తరలిరావాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పిలుపుమేరకు ఫిబ్రవరి 12న ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ సారి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే సామూహిక వివాహ మహోత్సవాలకు అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున తరలి రావాలని పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ కోరారు. మండల కేంద్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డితో కలిసి క్లస్టర్ ఇంచార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సామూహిక వివాహాలకు పాల్గొనే 220 జంటలను ప్రతి గ్రామాల నుంచి క్లస్టర్ ఇంచార్జిలు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. వధూవరులకు వారి తల్లిదండ్రులకు కావాల్సిన వస్త్రాలను ఇప్పటికే పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ మండల కార్యదర్శి జైపాల్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షులు వెంకటస్వామి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హుస్సేన్ నాగేందర్ గౌడ్ తారసింగ్ తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు



- రాష్ట్ర పరిశీలకురాలు ఏ ఉషారాణి

నవతెలంగాణ -కందనూలు

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపడతామని ఉపాధ్యాయులు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పరిశీలకురాలు ఎ. ఉషారాణి అన్నారు. గురువారం డీఈవో గోవిందరాజులుతో కలిసి డీఈవో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులను అత్యంత పారదర్శకంగా జరిగేలా ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. జిల్లాలో ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా బదిలీలు, పదోన్నతులు చేపడతామని ఉపాధ్యాయ సంఘాలకు ఆమె భరోసా ఇచ్చారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జీవో 317తో బదిలీ అయిన ఉపా ధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఈనెల 12 నుంచి 14వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, జిల్లాలో ఉపాధ్యాయులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా సంఘాల కృషిచేయాలన్నారు. డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ... నాగర్‌కర్నూల్ జిల్లాలో బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేలా ఉపాధ్యాయుల సీనియారిటీ, ఉపాధ్యాయుల ఖాళీలను పారదర్శకంగా వెల్లడిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ ట్రాన్స్ఫర్స్, ప్రమోషన్స్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అడిక్వసిని అమలు చేయొద్దని, ప్రిఫరెన్ సెల్ కేటగిరిని వాడుకున్న వారు తిరిగి వాడుకోకుండా చూడాలని, 317జీవోలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు పాత కొత్త స్టేషన్ పాయింట్లు కలిపి ఇవ్వాలని, ఎస్‌జీటి నుంచిస్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌కు వెళ్లే ఎలిజిబుల్ ఉన్న అన్ని సబ్జెక్టులకు అవకాశం ఇవ్వాలని, నాట్ విల్లింగ్, అండర్ టేకింగ్ గాని తీసుకోకూడదని, సమస్యల ప్రిఫరెన్షియల్ కేటగిరి వాడుకున్న వారు తిరిగి వాడుకోకూడదని, ఏ ఒక్క ఉపాధ్యాయుడికి సర్వీస్ తేడా రాకుండా ఉమ్మడి జిల్లా నుంచి ఉపాధ్యాయుల సమగ్ర వివరాలను తెప్పించుకొని సరిచేయాలని, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆమెను కోరారు. అందుకు ఆమె స్పందించి సమస్యలను పరిష్కరించి పారదర్శకంగా బదిలీలు పదోన్నతులు చేపడతామని ఆమె సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, బహుజన టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడిపల్లి నిరంజన్, పచ్చిపాల సుబ్బయ్య, యూటీఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ శర్మ, పీఆర్టీయూటీఎస్ సత్యనారాయణ రెడ్డి, డీటీఎఫ్ లక్ష్మణ్, ఎస్‌టీయూ మురళి, తపస్ శేఖర్, ఎస్టీటీ రాజేష్, బీసీటీఏ సి. వెంకటయ్య, పీఈటీ ఏ సీతారాంనాయక్, టీటీయూ రవీంద్రబాబు, శ్రీనివాస్‌గౌడ్, టీఎస్‌యూటీఎఫ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లస్థలాలు ఉన్నవారికి రూ. 5లక్షలు ఇవాలి

నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రం నుంచి కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి గురువారం నాగర్కర్నూల్ నుంచి 50మంది కేవీపీఎస్ కార్యకర్తలు బయలు దేరి వెళ్లారు. మహాధర్నాలో పాల్గొన్న సంఘం సీనియర్ నాయకులు కేతపల్లిసత్యనారాయణ జెండాఊపి ప్రారంభించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న డబుల్‌బెడ్రూం ఇండ్లు ఖాళీస్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది సంవత్సరాలకాలంలో పేదలకు ఖాళీస్థలానికి ఇస్తానన్న డబ్బులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్స్ ఇల్లు ఇప్పటివరకు పూర్తి కాలేదని ఆయన అన్నారు. కేవలం నాగర్‌కర్నూల్ పట్టణంలో దాదాపుగా ఆరువేల మంది పేదలు కిరాయి ఇండ్లలో నివసిస్తున్నారన్నారు. అదేవిధంగా కేవలం 192 ఇండ్లు మాత్రమే నిర్మించి పేదలకు అందరికీ డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇస్తానని చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆయన అన్నారు. పట్టణంలో చాలామంది నిరుపేదలు ఖాళీస్థలం ఉండి ఆర్థిక స్తోమత లేక ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు లేక కిరాయి ఇళ్లల్లో నివసిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఖాళీస్థలం ఉన్నవారికి రూ. 5లక్షలు ఇస్తానని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిందో ఆ మాటను వెంటనే నిలబెట్టుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత, సిఐటియు సాయి, కార్యదర్శి పొదిలి రామయ్య, కెవిపిఎస్ నాయకులు కేతపల్లి సత్యనారాయణ, కృష్ణ, రామాంజనేయులు, మహేష్, హరికృష్ణ, శేఖర్, వెంకట్ రాములు, శివకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రూ. 50 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పట్టణంలోని తొమ్మిదో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు తన నిధుల నుంచి వార్డుల అభివృద్ధి కోసం రూ. 50 లక్షలు కేటాయించినట్లు జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్ అన్నారు. గురువారం ఉదయం వార్డు అభివృద్ధికోసం ఎమ్మెల్యే కేటాయించిన రూ. 50 లక్షలలో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను గుర్తించేందుకు ఆదర్శనగర్, మధురానగర్ కాలనీలలో పర్యటించి పరిశీలించారు. కాలనీవాసులకు అత్యవసరంగా మారిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కాలనీలలో గుర్తించిన పనుల నివేదికను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి నెల రోజులలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ద్వారా పనులు ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికే మధురానగర్ లోని గిరిజన భవనం నుంచి డిసిసిబి బ్యాంకు వరకు ఎమ్మెల్యే రూ. 6లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభించి పూర్తి చేయించారని గుర్తు చేశారు. ఈ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేష్, మాజీ కౌన్సిలర్ హుస్సేన్, కాలనీ వాసులు నారాయణ, చంద్రు, ఇబ్రహీం, మన్నాన్, వెంకటయ్య, చంద్రయ్య మణెమ్మ, హరికృష్ణ, ఘనీరాం, రాచందర్, జైపాల్, జగపతిరావు, తిరుపతిరావు, శ్రీరామ్‌నాయక్, వేణుగోపాల్, సామ్యనాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బీరప్ప పండుగలు

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని మేకల వంశీయులకులదైవం బీరప్ప పండుగలు అంగరంగ వైభవంగా కురుమల ఆధ్వర్యంలో వారంరోజుల పర్వదినాల్లో భాగంగా గురువారం బీరప్పకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు. మండల ప్రవీధుల గుండా భాజాభజంత్రీలతో ర్యాలీ నిర్వహించి కుల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కుర్వ కుటుంబాలు వారి బంధువులు బండారు వేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుర్వ మేకల కుటుంబాలు, బంధువులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ నియోజకవర్గ కోటపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి సోనియామ్మకు కానుకగా ఇస్తామని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు దీమా వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని చంద్రబండతండాలో హాత్‌సే హాత్‌జోడోలో పాల్గొని మాట్లాడారు.. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో పెద్దకొత్తపల్లి మండలం చంద్రబండ తండాలో హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో పాల్గొనితాండాలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వాల ద్వందనీతిని, ఆయా పార్టీలు అధికారం కోసం చేసిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. రాహుల్ గాంధీ సందేశం ఉన్న కరపత్రాలను ప్రజలకు అందించి కాంగ్రెస్ ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజే శారు. ముఖ్యంగా రైతులకోసం రూపొందించిన వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి ఆయన ప్రజలకు వివరించారు. సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేకతెలంగాణఇచ్చి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నష్టపోయిందని అయినా ప్రజల మేలు కోసం కృషి చేస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల వెను కబడిన తరగతుల వారు బాగుపడాలంటే మళ్లీ కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ కాం గ్రెస్ రావాలని అప్పుడే పేదలకు న్యా యం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాంయాదవ్, పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ అధ్యక్షు డు విష్ణువర్ధన్ రెడ్డి మైనార్టీ సెల్‌యువ నాయకులు రసూల్, మాజీ మండల కో -ఆప్షన్ నెంబర్ బాల పీరు, ముష్టి పల్లి ఎంపీటీసీ కాజా, సర్పంచ్ నాగమ్మ కురు మయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత వెంకటస్వామి, చిన్న కార్‌పాముల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, కర్రెపుల్లయ్య బొక్కలయ, కో -ఆప్షన్ నెంబర్ రజాక్, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరాలో అంతరాయంపై రైతుల ఆగ్రహం..

- జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళనకు దిగిన రైతులు



నవతెలంగాణ- కల్వకుర్తి

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని ముఖ్యమంత్రి కెసిఆర్ ఒకవైపు గొప్పలు చెబుతుంటే క్షేత్రస్థాయిలో మాత్రం 24 గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని వ్యవసాయానికి సరఫరా అయ్యే విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఉదయం రాత్రి వేళలో విద్యుత్ సరఫరా విషయంలో సమయపాలన పాటించక పోవడంతో చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల రైతులు ఆందోళన బాట పట్టారు. ఇటీవల కల్వకుర్తి మండలం వెంకటాపూర్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించి పగటిపూట వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గురువారం తాడూరు మండలం ఐతోలులో సబ్‌స్టేషన్ ఎదుట రైతులు నిరసనకు దిగారు. వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని సబ్ స్టేషన్‌లో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసి అక్కడే బైఠాయించారు. ఈ సందర్భంగా వంటావార్పు చేసి అక్కడే భోజనాలు చేశారు. అధికారులు వచ్చి సమాధానం చెప్పే వరకు ఆందోళన విరమించే ప్రసక్తి లేదని వివిధ గ్రామాల రైతులు స్పష్టం చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు రైతులు నిరసన వ్యక్తం చేశారు.

లారీ, బైక్ ఢీకొని ఇద్దరి దుర్మరణం

నవతెలంగాణ- కల్వకుర్తి



చారకొండ మండలం తిమ్మాయిపల్లి సమీపంలో గురువారం ఉదయం లారీ బైకుఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందా రు. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. తిమ్మాయిపల్లికి చెందిన రాజు 25, అల్లాజి (30) అనే యువకులు మోటార్ సైకిల్‌పై వెళ్తుండుగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి తల నుజ్జునజ్జయింది. ఈ సంఘటనతో తిమ్మాయిపల్లిలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకు న్నాయి. ఇప్పటివరకు కండ్ల ఎదుట ఉన్న యువకులు క్షణాల్లోనే దుర్మరణం చెందడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పో స్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాధితులకు సహాయం అందజేస్తా..

- సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందిన.. అర్ధాంతరంగా మృతి చెందిన బాధిత కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాపనిఖిల్ రెడ్డి అన్నారు. గురువారం ఊర్కొండ మండలం రాచాలపల్లికి చెందిన మాడ్గుల మైసమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ధ్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 5వేలు ఆర్థిక సహాయం మృతురాలి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఆర్ యువ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు మధురెడ్డి, శివారెడ్డి, అంజి, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-తాడూరు

మండల పరిధిలోని బలాన్‌పల్లి హైస్కూల్లో క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీపీ శ్రీదేవీ, క్లాస్ మేట్ క్లబ్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మెటీరియల్ అందించిన దాత బిళ్ల కంటి సాయిలీల, సంతోష్, శ్రీదేవి మాట్లాడుతూ.. పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేస్తామని శ్రీదేవి తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కంటి వైద్యశిబిరాన్ని మండలంలోని అప్పాజీపల్లిలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి సర్పంచ్ తిరుపతమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పగడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా 198 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 65 మందికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి ప్రియాంక, సూపర్వైజర్ సురేందర్‌రెడ్డి, డీఈవో దశరథం,ఏఎన్ఎం ప్రమీల, కో-ఆప్షన్ రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట య్య, నాయకులు శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్, ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శి సంధ్య ఆశా వర్కర్ చంద్రకళ తదితరులు ఉన్నారు.



ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

• ఎంపీడీవో కాళ్లప్ప



నవ తెలంగాణ -ఊట్కూర్

ఉపాధిపనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కాళ్లప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని తిప్రస్‌పల్లిలో చేపడుతున్న ఉపాధిపనులను ఆయన పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనివిధానాన్ని కూలీల సంఖ్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఉపాధికూలి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనులు చేస్తూ ఉపాధి పొందాలని సూచించారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వీటిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ఎల్లయ్యతోపాటు ఉపాధిసిబ్బంది కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ సమావేశం

నవతెలంగాన-ఉండవెల్లి

మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మనపాడు మండల అభివృద్ధి అధికారి రమణారావు గురువారం ప్రకటనలో తెలిపారు. గురువారం కోరంలేక వాయిదా పడడంతో శుక్రవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి విధిగా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

మండల సమావేశం వాయిదా

నవతెలంగాణ -ఉండవల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం జరగాల్సి ఉన్నది. సమావేశానికి కోరం లేక వాయిదా పడ్డది. బీఆర్ఎస్ ఎంపీటీసీలు ఎక్కువగా ఉన్నారని, కాంగ్రెస్ ఎంపీటీసీలు మెజార్టీ తగ్గలేరని గౌరవ బీఆర్ఎస్ ఎంపీటీసీలు కొత్తఎంపీపీ ఎంపికకోసం ప్రయత్నాలు సాగిస్తే ఉన్నతాధికారుల నిర్ణయాలు మేరకు అవిశ్వాస తీర్మానంకోసం ఆలోచనలో ఉన్నట్లు గౌరవ ఎంపీటీసీలు రోశన్న, స్వాములు తెలిపారు.

ప్రతి ఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-మరికల్

మండల పరిధిలోని మరికల్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెటలుగు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రెండోరోజు హాజరై పరీ క్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఉచిత కంటిపరీక్షలు చేయించు కోవాలని, అధికారులు బాధ్యతాయుతంగా కంటిపరీక్షలు చేసి అవసరమన్న వారికి కంటి అద్దాలను ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు పుట్టచిన్నయ్య, పల్లె ఈశ్వర్, సాజిదాబెగం తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



నవ తెలంగాణ- మాగనూర్

గ్రామపంచాయతీ సిబ్బంది రెండునెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదలచేయాలని సీఐటీయూ జిల్లా కో -కన్వీనర్ పి ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందికి నెలకు రూ. 8300 మాత్రమే ఇస్తున్న ప్రభుత్వం కనీసం ప్రతినెల అందజేయడంలో జాప్యం చేయడం కారణంగా పంచాయతీ సిబ్బంది తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. నేడు పెరుగుతున్న నిత్యవసర ధరలతో ఇప్పుడు ఇస్తున్న వేతనం సరిపోదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం అమలు చేయడం లేదని, పెండింగ్లో ఉన్న రెండునెలల వేతనం వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది హరీఫ్, నర్సింహులు, మారెప్ప, సీఐటీయూ మండల నాయకులు బి.నర్సింహులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలం మహాదేవుని పేట గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు మరేపల్లి బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సూచన మేరకు.. సర్పంచ్ ఎద్దుల కల్యాణి రూ. 5వేలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జే.కృష్ణ రూ.5వేలు, మైనోద్దీన్ రూ.5వేలు మొత్తం పదివేల ఆయిదు వందల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎద్దుల రాజేందర్ రెడ్డి, ఏ.మల్లారెడ్డి, మైనొద్దీన్, పీ.వెంకట్ స్వామీ, బీ.వెంకటయ్య, జీ రాంరెడ్డి, పీ. బాల్ నాగయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



నవతెలంగాణ -ఉండవల్లి

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు కరెంటు సమస్యలు పట్టిపీ డిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏదన్నా అన్నారు. గురువారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రైతులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటలు కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్పపూర్తిస్థాయిలో అమలు పరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలతో మోటర్లు కాలిపోయి, పం టలు ఎండిపోతున్నాయని అన్నారు. ఎండా కాలం సమీపించక ముందే కోత లతో ఇబ్బందులు పెట్టడం బాధాకరమైన విషయమన్నారు. ఉన్నతా ధికా రులు స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో రైతులు శ్రీరామ్ రెడ్డి, గోపాల్ శ్రీనివాసులు, చిన్న రాముడు, మద్దిలేటి, శ్రీనివాసులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్: అచ్చంపేట మండలంలోని మన్నెవారిపల్లి గ్రామంలో గురువారం బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంత రం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వలను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మందడి రాజిరెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పర్వతాలు, రాజేశ్వర్ రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



నెంబర్ ప్లేట్ లేని వాహనదారులపై కేసులు

• ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్

నవతెలంగాణ -ధరూర్

గద్వాల పట్టణం వాహనాదారులు నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ పరిధిలోని నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలను అదుపులోకి తీసుకొని జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులు నెంబర్‌ప్లేట్లు వేసుకున్న తర్వాత వాహనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాదారులు చలాన్లు తప్పించుకునేందుకు నెంబర్‌ప్లేట్లు లేకుండా తిరుగుతున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రవాణాశాఖ నిబంధనలు పాటించకపోతే జరిమానాలు తప్పవన్నారు. వాహనదారులు కచ్చితంగా వాహనం యొక్క ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది శివ కుమార్, కృష్ణ నాయుడు పాల్గొన్నారు.



పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



• కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ -ధరూర్

పునరావాస కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించా రు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో జిల్లాలోని పునరావాస కేంద్రాలైన ర్యాలంపాడు, నాగర్ దొడ్డి, ఆలూరు, చిన్నోనిపల్లె సెంట ర్లలలో పనులు వేగంపెంచాలన్నారు. స్క్రుటిని ఏ విధంగా చేస్తున్నా రు, ఆర్ఆర్ సెంటర్లలో లే అవుట్ ప్రకారం 820 ప్లాట్ల వచ్చేటట్లు చూడాలని, ర్యాలంపాడు ఎలక్ట్రిసిటీకి సంబంధించిన పనులు మొ దలు పెట్టాలని, రివైజేడ్ ఎస్టిమేట్ ఇవ్వాలన్నారు. డ్రైనేజీలు, నీటిసరఫరా, రోడ్లుకు సంబంధించిన పనులు వెంటనే పూర్తిచేయాలన్నా రు. ర్యాలంపాడు గ్రామస్తులతో మాట్లాడి ఫార్మ్ సి తీసుకోవాల న్నా రు. ప్రభుత్వం నుంచి అప్రూవల్ అయిన లిస్టు పంపించాలన్నారు. అధికారులు గ్రామ సర్పంచులను, గ్రామ పెద్దలను తెసుకొని వెళ్లాలని, గ్రామస్తులతో మా ట్లాడి దేవాలయానికి సంబంధించి పనులు మొదలు పెట్టాలన్నారు. నాగర్ దొడ్డి లో మంజూరైన పనులు మొదలు పెట్టాలని, మిషన్ బగీరథ ద్వారా 820 కుటుం బాలకు వాటర్ సప్లై అయ్యేటట్లు చూడాలని, చిన్నోన్నిపల్లి, గట్టు లిఫ్ట్ ఇరిగే షన్ పనులను ఆలస్యం చేయకుండా సంబంధిత ఇంజనీర్లు పనులు చేయిం చాల న్నారు. పెండింగ్ పనులను ప్రాధాన్యతగా బావించి పూర్తిచేయాలని, ప్రతి వారం పూర్తిచేసిన పనులకు సంబంధించిన నివేదికలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్‌లో పత్తి వేసే రైతులు నష్టపోకుండా విత్తన సమస్యలు రాకుండా చూడాలని కలెక్టర్ సీడ్ కంపెనీ ప్రతినిధులకు ఆదేశించారు. గురు వారం కల్లెక్టరేట్‌లో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో ఏర్పాటుచేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నష్టపోయిన పత్తిరైతుల పొల్లాలో శాస్త్రవే త్తలు పరిశీలించి ఇచ్చిన నివేదికల ఆదారంగా నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్‌లో విత్తన సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత సీడ్‌కంపెనీ వారి దేనని, రైతులకు సీడ్ ఇచ్చేటపుడు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో 2,22 000 వేల ఎకరాలలో రైతులు పత్తిసాగు చేస్తున్నారని, ఎక్కడైతే దిగుబడి సమస్య ఉన్న ప్రాంతాలలో శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిం చి వారి నివేదిక ఆధారంగా కంపెనీ వారిగా, రకం వారిగా వాటిల్లిన నష్టం గురిం చి సీడ్ కంపెనీ వారిని నష్ట పరిహారం చెల్లించేందుకు ప్లాన్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఆయిల్ ఫాం విస్తీర్ణపథకం కింద లక్ష్యంగా నిర్ణయించిన ఎకరాలలో ఆయిల్‌ఫాం పంటలను సాగు చేసేందుకు జిల్లాకు ఉన్న లక్ష్యాన్ని పూర్తిచే యాలని కలెక్టర్ అన్నారు. గురువారం కల్లెక్టరేట్‌లో ఉద్యానవనశాఖ, వ్యవసాయ అధికారులతో ఆయిల్‌ఫాం సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా లో 2022 -23 ఆర్థిక సంవత్సరానికిగాను ఆయిల్ ఫాం విస్తీర్ణ పథకం కింద 4690 ఎకరాలు లక్ష్యంగా ఉందని, 2367 ఎకరాలలో ఆయిల్‌ఫాం పంటలను సాగుచేసారని, ఇంకామిగిలిపోయిన ఎకరాలలో ఆయిల్ ఫాం పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు వచ్చేలా వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని, ప్రతివ్యవసాయ విస్తరణ అధికారి 5ఎకరాల వరకు లక్ష్యం ఉండగా జనవరి, ఫిబ్రవరి రెండు నెలలకు వారికున్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ఆయిల్ ఫాం పంటలపై రైతు లకు అవగాహన కలిపించి రైతులు ముందుకు వచ్చేలా చేయాలని ఆదేశించారు. మొక్కలకు డ్రిప్ సౌకర్యంకోసం ఎకరాకు 4200 సబ్సిడీ రైతు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. మండలాల వారీగా సమీక్షిం చారు. డ్రిప్‌కోసం ప్లాంటేషన్ డీడీలు కట్టించాలని, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధి కారులు సమన్వయంతో ఇంకా మిగిలి పోయిన లక్ష్యాన్ని పూర్తి చేయాలనీ అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, రహీముద్దీన్, మిషన్ భగీరథ డీఈ శ్రీధర్‌రెడ్డి, విద్యుత్ అధికారులు, సంబంధిత అధికారులు, వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, సైంటిస్టులు భారత్ భూషణ్, రామకృష్ణబాబు, ఏడీఏలు సక్రియనాయక్, వెంకట్‌లక్ష్మి, సంగీతలక్ష్మి సీడ్ కంపెనీ ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారి అక్బర్, వెంకట్ లక్ష్మి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

• తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవ తెలంగాణ -కందనూలు

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌక్ లో నిరసన చేపట్టారు. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసారంగానికి తీవ్ర నష్టం కలిగే విధంగా బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయన్నారు. గత సంవత్సరం కన్నా ప్రస్తుతం కేటాయింపులు తక్కువగా ఉన్నాయన్నారు. దీంతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళుతుందని విమర్శించారు. గత సంవత్సరం బడ్జెట్లో ఎరువుల సబ్సిడీలకు కేటాయించిన దానికన్నా 2023- 24 సంవత్సరానికి దాదాపు రూ.50 వేల కోట్లు ఎరులపై సబ్సిడీ తగ్గించారని దేశవ్యాప్తంగా ఎరువులపై ధరలు పెరిగాయన్నారు. గత సంవత్సరం మొత్తం బడ్జెట్ 39 లక్షల 44 వేల 48 కోట్లుగా ఉండగా ప్రస్తుత బడ్జెట్ 45,,03,097 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారనిచ,దీంతో దేశవ్యాప్తంగా రైతులు, కూలీలు సాధారణమైన ప్రజానీకం కార్మికులకు ఎలాంటి లాభం లేదని ప్రజలపై అధికంగా భారాలు వేసే బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం 89 వేల కోట్లు కేటాయిస్తే ప్రస్తుత సంవత్సరం 60 వేల కోట్లు కేటాయించడం వలన దేశవ్యాప్తంగా కూలీలకు పని దినాలు తగ్గి మళ్లీ వలసలు వెళ్లే పరిస్థితి ఉంటుందన్నారు. వెంటనే బడ్జెట్ సవరించి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి వ్యవసాయ రంగానికి , కార్మిక రంగానికి , ఈజీఎస్ , ఆహార భద్రత, ఎరువులు, పంట రుణాలు, పరిశోధనలకు అధికంగా నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్రెడ్డి సహాయ కార్యదర్శి నాగరాజు గౌడు జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ తారా సింగ్ కార్తీక్ వెంకటస్వామి రైతులు పాల్గొన్నారు.



అందరికీ ఆదర్శం మహాత్మా గాంధీ

నవతెలంగాణ -కందనూలు

మహాత్మ గాంధీ ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి యువత నడుం బిగించాలని రాష్ట్ర గాంధీ స్మారక నిధి అధ్యక్షులు జీవీ సుబ్బారావు, జిల్లా రవాణా శాఖాధికారి ఎర్రస్వామి అన్నారు. గురువారం మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 12 వరకు సర్వోదయ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని షిరిడీసాయి పారా మెడికల్ కాలేజీలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్, గాంధీ స్మారక నిధి, హైదరాబాద్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమసవేశంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆనాడే మహత్మ గాంధీ తెలియజేశారని పేర్కొన్నారు. విద్యార్థులు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాలను చదివి దాంట్లో ఉన్న సూత్రాలను పాటించాలని అన్నారు. విద్యతోపాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని, పారామెడికల్ కాలేజీలో చదువుతున్నందుకు పరిశుభ్రం గురించి గ్రామాలలో తెలియజేయాలని, మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మీ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ రామకృష్ణ, కార్యదర్శి సంపత్ కుమార్, ఆర్గనైజర్ అనిత కాలేజి కమిటీ అధ్యక్షుడు సైదులు, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.



వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ -ఉండవల్లి

44వ జాతీయ రహదారి మీదుగా స్నేహ పౌల్ట్రీ ఫార్మ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి వయస్సు (50) గుర్తుతెలియని వాహనం ఢీకొన్నగా బలమైన గాయాలైనట్లు స్థానిక ఎస్ఐ బాలరాజు తెలిపారు. బుధవారం రాత్రి చికిత్సలు పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ అబ్దుల్ భాష ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

వాల్మీకులకు బీఆర్ఎస్ ద్రోహం

• ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

నవతెలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ.. 1956 కంటే ముందు వాల్మీకులు ఎస్టీ జాబితో ఉన్నారని ఎనిమిది యేండ్ల నుంచి వాల్మీకులను ద్రోహం చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ నుంచి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి పూర్తి సహకారం ఉంటుందన్నారు. చల్లప్ప కమిషన్, ఆధారంగా క్యాబినెట్ ఆమోదంతో కేంద్రానికి పంపే బాధ్యత బీఆర్ఎస్ తీసుకోవాలన్నారు. కేంద్రం దగ్గర నుంచి సమాచార హక్కు చట్టం కింద సమాచారం తీసుకొంటే నేటికీ రాష్ట్రం నుంచి ఎస్టీ జాబితా నివేదికను పంప లేదని, నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి ఉందని, ప్రస్తుతం బీఆర్ఎస్ ఆ చిత్తశుద్ధి లేదని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ అన్నారు. వాల్మీకులపై పూర్తి చిత్తశుద్ధి ఉన్న పార్టీ కాంగ్రెస్ అని అందుకే శాసన సభలో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క అటు పార్లమెంట్‌లో నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడి వాల్మీకుల చిరకాల ఆకాంక్ష ఎస్‌టీ డిమాండ్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారని సంపత్ కుమార్ అన్నారు. వాల్మీకుల హక్కులను కాపాడే దిశగా 2014 -2018 కాంగ్రెస్ మేనిఫెస్టోలో వాల్మీకి ఎస్‌టీ డిమాండ్ మేము చేస్తామని ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో బల్గెరా నారాయణ రెడ్డి, ఎన్ ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత, కౌన్సిలర్ శంకర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసాక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జియ్యన్న, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దీపక్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షుడు నాగశిరోమణి, దేవేందర్, ఫిరోజ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మన ఊరు -మనబడి పనుల ఆకస్మిక తనిఖీ

• కలెక్టర్ కోయ శ్రీహర్ష



నవ తెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన మనఊరు -మనబడి పనులు ఆకస్మిక తనిఖీ కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్వహించారు. మనఊరు -మన బడి పనులను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన మేరకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికా రులకు ఆదేశించారు. పనులు తొందరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ,పాఠశాల హెడ్మాస్టర్ మ నో రంజని, జెడ్పీవైస్‌చైర్మన్ సురేఖరెడ్డి, ఎంపీడీవో యశోదమ్మ, ఎంపీఓ బాలాజీ, సర్పంచ్ గోవర్ధన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

నవ తెలంగాణ -ఊట్కూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వెంకట్రామిరెడ్డి బలరాం అన్నారు. గురువారం మండలంలోని పంచాయతీ భవనం వద్ద వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరా బాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాసభకు విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, స్థలం ఉన్న కార్మికులకు రూ. 5 లక్షల 50 వేలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ తోపాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

ఇత్తనాల్ కంపెనినీ రద్దు చేయాలి



నవ తెలంగాణ -మరికల్

ఇత్తనాల్ కంపెనీ రద్దు చేయాలని కోరుతూ పాదయాత్రచేస్తున్నట్లు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ వెంకటరమణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఇత్తనాలు, కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్వ, చిన్న చింతకుంట, ఆత్మకూర్, మండలాల్లో శనివారం నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్నామని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, కేఎన్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డి చంద్రశేఖర్, టీఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి యాదగిరి, ఏఐఎఫ్బీ జిల్లా నాయకులు నాగరాజు, చిత్తూరు యువకుమండలి, కేఎన్‌పీఎస్ ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, బి మురళి, రామ చంద్రయ్య, మణి వర్ధన్‌రెడ్డి, మల్లేష్, లింగయ్య, తిరుపతయ్య, ఆర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ -ఉట్కూర్

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉపా ధ్యాయులు పాలిట కల్పతరువు టీఆర్‌టీయూ సంఘం అని, 52సంవత్సరాల నుంచి పార్టీ లకు అతీతంగా ఉపాధ్యాయుల సంక్షేమమే ఏకైక అజెండాగా కొనసాగుతున్నదన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంకోసం అనేక జీవోలు తీసుకొచ్చి, భవిష్యత్‌లో వారికోసమే నిలబడగల ఏకైక సంఘం టీఆర్టీయూ అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, శేఖర్‌రెడ్డి, రవికుమార్, అంబర్ నాథ్, ఆంజనేయులు, గోవర్ధన్, సత్యపాల్, చంద్రకళ, శశిరేఖ, జయశ్రీ, గురునాథ్, అబ్దుల్ గఫార్, ఫజల్, రహమాన్, అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బహుజన పార్టీకి అందరూ సహకరించాలి

• నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ రాజు

నవ తెలంగాణ -గట్టు

కొత్త పల్లి, చాగదోని బీఎస్పీ పార్టీ బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్ రాజు ఆదేశాలమేరకు మండల అధ్యక్షుడు వాసు ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై గ్రామాల్లోని పర్యటించారు. గ్రామ సమస్యలు తెలుసుకొని, అక్కడ ఉన్న జనాలతో వారు మాట్లాడుతూ.. ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా పదిసంవత్సరలుగా ఉండి బహుజన పేదపిల్లలను ఉన్నతశిఖరాలకు పంపిన గొప్ప విద్యవంతుడని గ్రామ ప్రజలకు వివరించారు. అటువంటి వ్యక్తికి అధికారం చేతికి ఇస్తే మనపిల్లల భవిష్యత్ బాగుంటుందని, అదేవిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, బహుజనులు బాగుపడతారని వారికి తెలియజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి రైతు మృతి

నవతెలంగాణ - ఊరుకొండ

పురుగుల మందు సేవించి ఓ రైతు మృతి చెందిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రేవల్లి గ్రామానికి చెందిన రమేష్ (40) అనే రైతు గురువారం తన నివాసంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకోగా.. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడికి భార్య రేణుక, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న రమేష్ అర్ధాంతరంగా మృతి చెందడంతో వీధిన పడ్డ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన జిల్లా చైర్మన్

నవతెలంగాణ- ధరూర్

వివిధ వివాహ కార్యక్రమాలకు,నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ హాజర య్యారు. గురువారం కేటి దొడ్డి మండలం నందిన్నేలో శ్రీమతి అంజనమ్మ వెంకన్న కూతురు పవిత్ర, గోంగళ్ళ ఉరుకుందమ్మ గొంగళ్ళ వెంకన్న కుమా రుడు వీరన్న వివాహానికి.. గట్టు మండలంలో కురువ శంకరమ్మ తాయప్ప కుమారుడు విజయేంద్ర వివాహానికి, ధరూర్ మండలం నెట్టెంపాడులో బొడ్డు దేవన్న కుమారుడు దేవేందర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గద్వాల మండలం మేలచెర్వు గ్రామంలో పరుశురాముడు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాయకులు తిమ్మప్ప,రంగస్వామి, మునెప్ప,భూపతి నాయుడు, తిమ్మప్ప, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.